
# ఆనంద్

పెనుగొండ బసవేశ్వర్



**23– ఫిబ్రవరి 2003.** ముంబైలోని శాంతకుమార్ ఇల్లు మాత్రం అశాంతిగా వుంది. మధ్యాహ్నం హైదరాబాద్ తమ్ముడు అశోక్‌కుమార్ ఫోన్ చేసిం దగ్గర్నుండి.... ఆయనకేం చేయాలో తోచడం లేదు. ఆయన భార్య అప్పటినుంచి పచ్చి మంచినీళ్ల యినా ముట్ట లేదు.

"అన్నయ్యా... ఉదయం 11 గంటలనుండి మన రతి కనిపించట్లేదు. ఇవాళ వుదయం దానికి పెళ్లి చూపులని చెప్పినప్పుడు కూడా బానే వుంది. తరువాత కంగన్‌హాలుకు వెళ్లి ఏవో తెచ్చుకుంటానని వెళ్లిందట. నేను స్వీట్స్ తెద్దామని బయటికెళ్లాను. వచ్చేసరికి మాయమయింది. తన లగేజీ కూడా లేదన్నయ్యా... అయాం సారీ... పోలీసులకు రిపోర్ట్ చేయలేదు. బావుండదని మా ఫ్రెండ్స్‌తో కలిసి వెతుకుతున్నాం. మళ్లీ ఫోన్ చేస్తా... మీరేం కంగారుపడొద్దు" ఇదీ ఆ ఫోన్ సారాంశం. అప్పటినుండి ఆయనకు కాళ్లూ చేతులూ ఆడటం లేదు...

సాయంత్రం సెల్ మోగింది.. ఏదో కొత్తనెంబరు. ఎవరై వుంటారబ్బా అని ఫోన్ ఎత్తాడు శాంతకుమార్. అవతలినుండి కూతురు రతి.... "హలో డాడీ.... హలో నేను బానే వున్నాను. కంగారుపడొద్దు... నాకోసం వెతకొద్దు...

హలో .... హలో....

"హలో... చెప్పు తల్లీ..." స్టేషన్‌కు డబ్బు తీసుకుని రండి.... హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌కి...."

"హలో... ఎంత తీస్కురావాలి... హలో....." కట్ అయింది ఫోన్. మళ్లీ అదే నెంబర్‌కు ట్రై చేశాడు. స్విచ్ ఆఫ్ చేసినట్లు జవాబు వస్తోంది. ఎన్ని వందల సార్లు కొట్టినా ఫలితం లేదు.

ఇక శాంతకుమార్‌కు చెమటలు పట్టేసాయి. అమ్మాయి ఒంటరిగా వుందని ఎవరయినా కిడ్నాప్ చేసి వుంటారా? అందుకే తనకోసం వెతకొద్దనీ... డబ్బులు తీస్కుని రమ్మని చెప్పింది. మరి ఎంత తీసుకెళ్లాలి?

మళ్లీ ఫోన్ వస్తుందా కిడ్నాపర్స్ నుంచి? పోలీసులకి చెబితే? మదనపడిపోతోంది శాంతకుమార్ మనసు. రతి తల్లి జరిగింది విని కళ్లనీళ్ల పర్యంతం అయిపోయింది. వాళ్ల ఆయనను నిష్టూరమాడింది. ''దానికి పెళ్లి చూపులంటే పడదని తెలిసీ మీ తమ్ముడి ఇంట్లో మళ్లీ అరేంజ్ చేశారు. ఇపుడా కిడ్నాపర్ వెధవలు నా తల్లికి ఏం హాని తలపెడతారో ఏమో... దేవుడా''

''అబ్బా రమా ఆపు నీ శోకాలు. రతి ఫ్రెండ్‌కు దొరికిన భర్త మంచివాడు కాదని లోకంలో మగ వాళ్లందరూ అంతే అనుకుంటే ఎట్లా... దానికిపుడు 22 ఏళ్లు. ఇంకా పెళ్లి వద్దంటే ఎలా చెప్పు?''

'' ఎలాగోలా మనమే నచ్చజెప్పుకోవాలి. లేదా దానికెవరిష్టమైతే వాళ్లతోనే పెళ్లి చేయాలి''

''అందుకే కదా అది బాగా చనువుగా వుండే తమ్ముడి దగ్గరికి 10 రోజుల ముందే పంపింది. ఈ రోజుకల్లా రతిని వాడు మానసికంగా సిద్ధం చేస్తాడను కున్నా. కానీ ఇలా జరుగుతుందనుకోలేదు. ప్చ్....''

తలపట్టుకుని సోఫాలో కూలబడిపోయాడు. ''శాంతా, మనకు తెలిసిన పోలీసులు చాలా మంది వున్నారు. అనఫిషియల్‌గా వాళ్ల హెల్ప్ తీసుకుని ఓ ఐదు లక్షలు తీస్కుని పొద్దున స్టేషన్‌కెళదాం. రతికి ఏం కాదు. నువ్ ధైర్యంగా వుండి చెల్లికి ధైర్యం చెప్పు. మేమంతా లేమా'' అభయమిచ్చారు మిత్రులు.

23. 2. 2003... సాయంత్రం 5 కావస్తోంది. కాచిగూడ స్టేషన్ ప్లాట్‌ఫామ్ నెం. 2లో ముంబై వెళ్లే ఎక్స్‌ప్రెస్ ఆగివుంది. చీకటికన్నా ముందే తన ప్రతాపాన్ని చూపించటానికి సిద్ధమవుతున్నట్లుగా వుంది. చలి, తోడుగా వచ్చిన గాలి పుణ్యమాని పైటలెగిరిపోతున్నాయి. ఇవేమీ పట్టని ఆనంద్ కుడిచేతిలో ఎగ్జిక్యూటివ్ బ్రీఫ్ కేసు, ఎడమచేతిపై స్వెటర్‌తో తన కంపార్ట్‌మెంట్ వెతుక్కుని సీట్లో కూలబడ్డాడు. హైదరాబాద్ వచ్చిన పని కాలేదు. చాలా డిసప్పాయింట్ అయ్యాడు. తన వాళ్లకు ఏమని సమాధానం చెప్పాలి? ట్రెయిన్ బయలుదేరటానికి ఇంకా టైముంది. అన్ సీజన్ వల్లనేమో కంపార్ట్‌మెంట్ చాలా వరకు ఖాళీగా వుంది. ప్లాట్‌ఫామ్‌పై నుంచుని గిరాకీ కోసం ఎదురు చూస్తున్న టిటిఇ ని చూస్తే ఆనంద్‌కు జాలేసింది. డైరీ బయటకు తీసాడు. ''23.2. 2003 నా లైఫ్‌లో ఒక టర్నింగ్ పాయింటను కున్నాను. కానీ విచిత్రంగా ఊహించని విధంగా ఇలా జరిగింది. ఈ రోజు నాకు చాలా బాధాకరమైన రోజు... చాలా బాధాకరమైన రోజు... నాలాంటి సిన్సియర్‌కి ఇలాంటి అనుభవం నమ్మలేకపోతున్నాను. ఏమైనా ఈ బాధలోంచి నన్ను తొందరగా బయటపడేయి భగవాన్'' డైరీ మూసేసాడు ఆనంద్. వాటర్ బాటిల్ ఒకటి ఎక్కువగా కూల్‌గా లేనిది చూసితీసుకుని ట్రెయిన్ విజిల్ వేయంగానే ఎక్కి డోర్‌లో నుంచున్నాడు. అపుడు కనిపించిందో అమ్మాయి. భుజానికి పెద్ద బ్యాగ్, కుడిచేతిలో పర్స్‌తో కంగారుగా ఓవర్ బ్రిడ్జి మెట్లు దిగుతూ, బ్యాగ్ బరువు, ట్రెయిన్ కదిలిన టెన్షన్, మిస్ అయిపోతానేమో అన్న భయం కలగలసి ఆమె గాభరా పడిపోతూ ఆనంద్ వంక చూసింది. ప్లీజ్ హెల్ప్‌మీ అన్నట్లుగా. ఆనంద్ ఏ మాత్రం ఆవిడ బ్యాగ్ అందుకుని లోపల విసిరేసి వెంటనే ఆవిడ చేయిపట్టుకుని బలంగా పైకిలాగాడు. ఒక్క ఉదుటున వచ్చి ఆనంద్‌ను కరుచుకునికళ్లు మూసుకుంది. ఒక నిమిషం అలాగే వుండిపోయింది. వేగంగా వినబడుతున్న శబ్దం రైలుదా లేక తన గుండెదా తనకే అర్థం కావడం లేదు. తేరుకుని వెళ్లి ఆనంద్ లగేజీ దగ్గర కూచుంది. ఆనంద్ ఆవిడ బ్యాగ్ తీస్కుని తన ఎదురు సీట్లో కూచున్నాడు. ఆ అమ్మాయి ఇంకా షాకునుండి తేరుకోలేదని తనకు అర్థమవుతోంది. ఆమె సీట్లో వెనక్కువాలి కళ్లు మూసుకోవటం ... శ్వాస వేగంగా తీసుకోవటం చూస్తుంటే పెరిగిన శ్వాస వేగానికి ఎగిసి పడుతున్న ఆమె ఎదసంపద ఆనంద్ చూపులను కట్టిపడేస్తోంది. ఆనంద్ ఒక్కసారి ఆ అమ్మాయిని పరిశీలనగా చూశాడు. ఆమె కళ్లు ఇప్పుడిప్పుడే తెరవదన్న ధైర్యంతో. వయసు 20, 22 మధ్య ఉండొచ్చు. చూడగానే అబ్బా అనిపించే ఐశ్వర్యారాయ్ లాటి అందం కాకపోయినా ఏదో ప్రత్యేక ఆకర్షణ ఆ మొహంలో. ముట్టుకుంటే మాసిపోయే తెలుపు కాదు గానీ, పట్టుకుంటే జారిపోయే నునుపు. ఏ క్రీము రాస్తుందో అమ్మడు.. చలికి ఒళ్లు పగలటం కాదు రివర్స్‌లో నిగనిగలాడుతోంది. ఆనంద్‌కి నమ్మకం కలగటం లేదు. బుగ్గలని సుతారంగా ముద్దాడుతున్న ఉంగరాల ముంగురులు. గుండ్రని మోహం చంద్రబింబంలా బుగ్గన సెక్సీ సొట్ట. చంద్రునికి మచ్చలా. కాస్త కిందకి దిగాడు ఆనంద్. ఊహుఁ లాభంలేదు. అక్కడ చూపులు నిలపలేకపోతున్నాడు. అలాగని చూడకుండా ఉండలేకపోతున్నాడు. ఒంటికి అతుక్కుపోయి తనకు ఇంత ''దృష్టి'' ని కలిగించిన ఆమె టీ షర్ట్‌కు థాంక్స్ చెప్పుకున్నాడు. డార్క్ మిలటరీ గ్రీన్ కలర్ బూట్‌కట్ జీన్స్ ఆ బ్యూటీకి బిఫిట్టింగ్‌గా వుంది. మోడ్రన్ లైట్ వెయిట్ హై హీల్స్ సాండల్స్‌లో ఆమె పాదాలు చక్కగా తీర్చిదిద్దినట్లుగా ఏవో కళాఖండాల్ని చూస్తున్నట్లుగా అనిపిస్తోంది. ఆనంద్ చూపులు ఆమె పాదాలను చుర్రుమనిపించాయేమో మెల్లగా కళ్లు తెరిచింది.

చూడగానే అబ్బా అనిపించే ఐశ్వర్యారాయ్ లాటి అందం కాకపోయినా ఏదో ప్రత్యేక ఆకర్షణ ఆ మొహంలో. ముట్టుకుంటే మాసిపోయే తెలుపు కాదు గానీ, పట్టుకుంటే జారిపోయే నునుపు. ఏ క్రీము రాస్తుందో అమ్మడు.. చలికి ఒళ్లు పగలటం కాదు రివర్స్‌లో నిగనిగలాడుతోంది.

''హాయ్! అయామ్ ఆనంద్... ఆర్ యూ ఓకే. ఇదిగో మంచి నీళ్లు తాగండి'' అందించాడు. మొహమాటపడింది. వద్దన్నట్లుగా తలవూపింది. '' అయ్యో... ఇవి ఫ్రెష్ అండీ.. ఎంగిలి చెయ్‌లేదు. ఇప్పుడే కొన్నాను. చూడండి సీల్‌కూడా తీయలేదు'' ఆనంద్ వివరణ ఎక్కువయి ఆమె బాటిల్ తీస్కుని గటగటా హాఫ్‌బాటిల్ ఖాళీ చేసింది. వణికే చేతుల పుణ్యమాని నీళ్లు టీ షర్టంతా తడిపేశాయి. తడిసిపోయి బిగుసుకుపోయిన బనియన్ బరితెగించిందనిపించింది ఆనంద్‌కు. ఆ అందాల్ని అంత దగ్గరగా అలా అదేపనిగా చూడటం ఇబ్బందిగా అనిపించింది ఆనంద్‌కు. ఇది గమనించిందేమో రతి లోపల్నుండి ఒక చున్నీ తీసి భుజాలపైనుండి పరదాల పరిచింది. ఆమె ముసిముసి నవ్వుల గర్వం ఆనంద్‌కు అర్థమవుతూనే వుంది.

''ఆc ... ఇంతకీ ఎక్కడిదాకా కంపెనీ ఇస్తున్నారు'' అని అడిగాడు. రతిమాత్రం వినపడనట్లుగా లేచి వెళ్లి కిటికీ పక్కన కూచుని బైటి చల్లని గాలి హాయిని ఆస్వాదించటం మొదలుపెట్టింది. ఆనంద్ మనసు చివుక్కుమంది. '' ఒరేయ్ ఆనంద్.. ఈ రోజు నీది కాదురా.. నీకెందుకు లేనిపోని పెత్తనాలు... నీ లిమిట్స్‌లో నువ్వుండక'' సర్ది చెప్పుకుని పేపర్లో మునిగిపోయాడు. రెండు నిమిషాల తర్వాత చిన్నగా దగ్గింది. ఆనంద్ తన కోసమేనా ... ఒక వేళ కాకపోతే ఎందుకులే'' అని ఊర్కున్నాడు. మళ్లీ అదే దగ్గు. ఏంటని అడగాలని వున్నా తమాయించుకున్నాడు.

''ఎక్స్‌క్యూస్ .... మీ...'' తీయని గొంతు ఏదో మ్యాజిక్‌లా ఆనంద్‌ను ఆవరించింది.

''యు... చెప్పండి.. ఏంకావాలి?''

''మీ సెల్ ఒకసారిస్తారా మా ఫ్రెండ్‌కొక కాల్ చేస్తా... ప్లీజ్''

''ఓ ... నో ప్రాబ్లం... ఇదిగోండి'' సెల్ తీస్కుని పక్కకెళ్లి తన ఫ్రెండ్ మంజుకి ఫోన్ చేసింది రతి. హైదరాబాద్‌లో తనకు కొత్తగా దొరికిన ఫ్రెండ్ ఈ పదిరోజులూ ఎంత మంచి కంపెనీ ఇచ్చినందుకు వెళ్లేటప్పుడు తన టెన్షన్ వల్ల కలవలేకపోయినందుకు థాంక్స్‌లు సారీలు కలగలిపి చెప్పి సెల్ ఆనంద్‌కు ఇచ్చి అలాగే ఎదురుగా కూచుంది.

''మీ పద్ధతి నాకు బాగా నచ్చిందండీ'' సెల్‌ని పౌచ్‌లో పెడుతూ అన్నాడు ఆనంద్.

'ఏం పద్ధతి' అర్థం కానట్లుగా అడిగింది రతి. '' అదే ఎవరైనా హెల్ప్ చేస్తే చీటికి మాటికీ మొహమాటానికి థాంక్స్ చెప్పకపోవడం... ఐ లైకిట్''

''అయ్యో... నేను కొంచెం టెన్షన్లో వుండి .. అందుకే చెప్పలేదు... సారీ'' అని చున్నీతో ముఖాన్ని దాచుకుని సిగ్గుపడింది. 'అబ్బ అలా అంత తొందరగా సిగ్గుపడటం మరెవ్వరూ చేయలేరేమో' అనుకుని హాయిగా ఫీలయ్యాడు. ''ఇంతకీ మీ ప్రయాణం ఎక్కడిదాకా... ఏ పనిమీదో చెప్పలేదు'' అడిగాడు. చెప్పటం ఇష్టం లేక ... సందిస్తే చంక నెక్కుతారనే భయం వల్ల ఏమీ మాట్లాడలేదు. చెప్పటం అంటూ మొదలుపెడితే అంతా చెప్పాల్సొస్తుంది... ఏమని చెప్పగలదు? ఇందుకే అతనేమైనా అనుకోనీ అది మౌనాన్నే ఆశ్రయించింది. ''ఛి. ఛి.. నాది కాదు బుద్ధి తక్కువ. ఇక చచ్చినా మాట్లాడొద్దని గట్టిగా అనుకున్నాడు ఆనంద్. ఇంతలో టిటిఇ వచ్చాడు. ''టికెట్ ప్లీజ్'' ....చూపించాడు.

''ఏంటీ ఒక్కరేనా మరి ఆవిడ టికెట్ ఎవరు తీస్కుంటారు?'' క్వశ్చన్ మార్క్ ప్లస్ గిరాకీ తగిలిందన్న ఆనందం మార్క్ ఒకేసారి కనిపించాయి ఆయన ఫేస్‌లో.

అప్పుడు మొదలయింది అమ్మడిలో అసలైన కంగారు. ''ఏవండీ... నా పర్సు.. పర్సు కనిపించట్లేదండీ.. టికెట్, క్యాష్ అందులోనే వుంది. ''అంటూ గాభరాగా ఆ పెద్ద బ్యాగ్‌ని పట్టి లాగితే వచ్చి ఆనంద్ కాళ్ల మీదపడి కాళ్లు తిమ్మిరెక్కి కళ్లు బైర్లు కమ్మాయి. కానీ అమ్మాయి ముందు పరువు కోసం ఏమీ కానట్లు నటించాడు. ''ఇంతకుముందు పోజు కొట్టిందిగా... మనమెందుకు ముందుపడి మూతి పగలకొట్టుకోవడం... చూద్దాం ఏం చేస్తుందో'' అనుకున్నాడు ఆనంద్ నొప్పి తట్టుకుంటూ.

"ఏంటండీ పర్సు కనిపించట్లేదంటే... అలా కదలకుండా కూచుంటారు. వెతకొచ్చుగా" అంటూ అటూ ఇటూ బెర్తుల మూలల్లో క్రిందా గాభరాగా వెతుకుతుంటే తన చేతులు తిన్నెలు మెత్తని శరీరం ఆనంద్‌కు తగులుతుంటే హాయిగా వుంది. ఎంత కామన్‌గా కూల్‌గా ఉండాలనుకున్నా ఆ మొదటి స్పర్శలోని కొత్తదనం ఏదో మత్తు కలిగిస్తోంది ఆనంద్‌కి. కానీ రతి ఇవేమీ పట్టించుకునే స్థితిలో లేదు. చెమటలు పడుతున్నాయి. ఇంక లాభం లేదనుకున్న రతి ఆనంద్ వైపు తిరిగి " ఇప్పుడేం చేద్దాం ... చెప్పండి.... ప్లీజ్" అంది.

మిలమిలా మెరుస్తున్న మొహంలో మేకప్ ఇంత కూడా లేదు. అయినా చందమామకు ఏ మేకప్ అందం తెస్తుంది. తడిసిన ముంగురులు బుగ్గలకు అంటుకుని కొత్త అందాన్నిస్తున్నాయి. ఏ ఆడిషన్లు, డిలిషన్లు అవసరం లేని ఆ యవ్వనాంగికి చీర కట్టినట్లు లేదు. జామెట్రీ చుట్టుకొలతలు వేసి కుట్టినట్లు వుంది.

కష్టమొచ్చేసరికి నన్ను కూడా కలుపుకుని 'ఏంచేద్దాం ఇప్పుడు' అంటుందే అమ్మాయి... లేచిపోయి పెళ్లి చేసుకుందాం అనాలనిపించినా టైమ్ కాదని "సింపుల్... అప్పు చేద్దాం' అన్నాడు.

"అప్పా...ఇక్కడ...ఎవరిస్తారు?" అమాయకంగా అడిగింది. ఇంకా ఉడికిస్తే ఏడ్చేట్టుందని ఆనంద్ పర్స్‌లోంచి ఒక 500 నోటిచ్చి "ఇదిగోండి మీ పేరు, వయసు ఎక్కడికెళ్లేది కనీసం ఆ టిటిఇకైనా చెప్పి టిక్కెట్ తీసుకోండి. ఫరవాలేదు రెండు మూడేళ్ళు వయసు తగ్గించి చెప్పండి అయినేమీ అనుకోరు... నాలాగే" నవ్వాపుకుంటూ అందించాడు. "నీ సంగతి తరువాత చెప్తానుండు" అన్నట్లుగా ఆనంద్‌ను ఓర గంట ఓ చూపు చూసి టిటిఇ దగ్గరగా వెళ్లి "సర్ అయామ్ రతి, గోయింగ్ టు ముంబై ... మై ఏజ్.." అని ఒకసారి ఆనంద్ వైపు చూసి టక్కున "ఇరవై రెండు" అంది. పాపం పెద్దాయనకు సరిగా వినబడక "ఏంటి ముప్పై రెండా" అని నోరు వెళ్లబెట్టాడు. "అబ్బ ఏంట్సార్ 32 కాదు, ఇరవై రెండు" అని టికెట్ తీస్కుని ఆనంద్‌కు కళ్లతోనే కృతజ్ఞతలు చెప్పింది. ఆనంద్ కూడా అంతే స్పోర్టివ్‌గా "ఇట్స్ .. ఓకే" అని సైగ చేశాడు. టిటి ఇ వెళ్లిపోయాడదు హాపీగా.

"ఏదీ సెల్ ఎక్కడ పెట్టారు?" అడిగింది " ఏదీ మనదేనా?" ఆట పట్టించాడు.

"అబ్బ మీదేలెండి మీ రుణం ఏమీ వుంచుకోను ముంబైలో దిగగానే మీ బాకీ తీరుస్తా... ఒకసారి వ్వండి" అంది.

నేనొక్కసారిస్తే వంద సార్లిచ్చినట్లు.. నిమిషానికి బిల్లు వంద అవుద్ది జాగ్రత్త" అందించాడు.

మళ్లీ పక్కకెళ్లిన రతి అరనిమిషంలోనే వాళ్ల నాన్నతో మాట్లాడి వచ్చి ఇదిగోండి... మీ మాట నిజమే, మీ సెల్ నుండి ఒక కాల్ చేస్తే వంద కాల్స్ చేసినట్లే... చూడండి" ఆనంద్ చేతిలో గిరాటేసింది.

"అయ్యో... ఛార్జింగ్ అయిపోయిందా... గత రెండు రోజులుగా జర్నీలో వుండి ఛార్జింగ్ చెయ్యటం మర్చిపోయా. ఇంతకీ మాట్లాడారా లేదా? ఎవరినయినా అడగనా?"

"ఆс ఏం వద్దు. మాట్లాడాను. మా నాన్నని స్టేషన్‌కు డబ్బులు కూడా తీస్కుని రమ్మన్నాను.... సరేనా?"

"అంటే నేను డబ్బు గురించే ఆలోచిస్తున్నాననా మీ ఉద్దేశం? ఇక ఏమీ ఇవ్వను. తీస్కోను. బై" పేపర్‌లో పడ్డాడు కోపంతో.

పావుగంట గడిచింది. ఇద్దరి మధ్యా నిశ్శబ్దం అయిష్టంగా అవస్థలు పడుతోంది. అంతకంటే ఎక్కువగా రతి కడుపులో ఎలుకలు ఏలిక చేస్తున్నాయి. ఉదయం బాబాయ్ ఇంట్లోంచి పారిపోయిందగ్గర్నుంచీ సరిగా తిండి లేదు. మంజు ఇంటికెళితే విషయం దాగదని వెళ్లలేదు. ఆటో ఎక్కి పోనిమ్మంది. ట్యాంక్ బండ్ చేరింది. బాగు పక్కనేసుకుని వుడెన్ సోఫా చైర్‌లో కూచుంది. అంత ఎండగా లే దు. నీకేం భయం లేదన్నట్లుగా నిలబడిన బుద్ధుడి హుసేన్‌సాగర్ మీది నుండి వచ్చే చల్లనిగాలి ఒంటికి హాయి నిస్తోంది. 'కానీ, బాబాయ్ చూస్తే.. లేదా ఇంకెవరైనా తెలిసిన వాళ్లు చూస్తూ ... అమ్మో..' అని అక్కడినుండి మళ్లీ ఆటోలో ఎక్కింది. సాయంత్రం ఎలాగూ కాచిగూడలో ట్రెయిన్ ఎక్కాలిగదాని దానికి దగ్గరే వున్న థియేటర్‌కి వెళ్లింది. అందులో నాగార్జున సినిమా 'మన్మధుడు' ఆడుతోంది. "డోంట్ మ్యారీ.. బి. హ్యాపీ" అంటూ తన ఫేవరెట్ హీరో సిన్మాలో చెప్పిన మెసేజ్ ఇంకా ఒంటబట్టింది. కానీ కడుపులోకే ఏమీ తీస్కోలేదు. ఎవరైనా చూస్తారేమోనని ఇంటర్వెల్‌లో బైటికి రాకుండా ఓ మూలన సీట్లోనే కూచుంది. ఇక మాటిమాటికీ టైమ్ చూస్కుంటూ ట్రైన్ టైముకి పది నిమిషాల ముందు బైటపడి ... నానా హైరానాపడి రైలెందుకుంది. మరి ఆకలి కాదా చెప్పండి?

ఇక లాభం లేదనుకుని రతే ముందు కదిలింది. "చదివిన పేపరే మళ్లీ మళ్లీ ఎన్నిసార్లు చదువుతావు?" కోపంలో ఏకవచనం వచ్చేసింది.

"ఏс మీకేంటి ప్రాబ్లమ్... అయినా ఇది ఇవాళ్టిదే"

"ఇంక రేపటిదేమో అనుకున్నా.. అయినా మీరు అక్షరాలు మింగి కడుపు నింపుకుంటారా? "

"ఎదుటివాళ్ల మెదడు తినటం కన్నా అది బెటర నుకుంటా?"

"తినాలనున్నా అది వున్నవాళ్లు దొరకద్దూ.... పూటపూటకి... "

"అంటే ... నేను ... ఏయ్ ... నిన్నూ..."

"ఆс ఏం చేస్తావ్... " అంటూ చేతులు వెనక్కి వంచే సరికి ఛాతీ ముందుకొచ్చింది. ఆనంద్ కళ్లల్లో కోరిక ముంచుకొచ్చింది. అసలే ఆనంద్ వీక్‌నెస్ ఏరియా అది. ఆ మాటకొస్తే ఆ రెండింటి అందానికి పడిపోని పురుషపుంగవుడెవయినా వుంటే వాడికి నోబెల్ ప్రైజ్ ఇచ్చెయ్యవచ్చునని ఆనంద్ ఫీలింగ్.

"ఏయ్ మింగేసేలా ఏంటా చూపు.. ఎప్పుడూ చూడలేదా?"

"ఇపుడేగా కనపడ్డావు?"

"నేనడిగేది నన్ను గురించి కాదు. ఆడదాన్నెప్పుడూ చూడలేదా అని"

"ఏదీ పెళ్లి చూపులలోనా....ఇంకా లేదు"

"అబ్బబ్బ ... ఆ పదం ఎత్తకు. ఎవరో గొట్టంగా డొచ్చి దర్జాగా కూచుని ఏ చెత్త ప్రశ్నలేసి పళ్లికిలించి నచ్చిందనగానే మెడవంచి తాళి కట్టించుకొని జీవితాంతం వాడు పెట్టే హింస భరించడం... ఛీ... ఛీ..."

"అంటే మగవాళ్లందరూ గొట్టం గాళ్లేనా నీ ఉద్దేశం?"

"ఏమో... అయినా ఐదు నిమిషాల ఆ చూపుల్లో ఏం తెలుస్తుంది చెప్పు... ఒకరిగురించి ఒకరు ఏం అర్థం చేసుకోగలరు?"

"లేదంటే ట్రైన్‌లో ఇలా ఓ లాంగ్ జర్నీ చేస్తే పోయె"

"సర్లేగానీ నాకు ఆకలి వేస్తోంది. అదేమైనా ఆలోచించేదుందా లేదా?"

"అమ్మా... అదిగో ఆ మూలన రెండు బిర్యానీ ప్యాకెట్లు తెచ్చిపెట్టాను"

"సరే మరి నీకు వద్దా?" అంటూ కిసుక్కున గలగలా నవ్వింది. ఆ నవ్వు సాయంసంధ్య వేళలో పిల్లతెమ్మెరలా వచ్చి ఆనంద్ ఒంటిని సుతిమెత్తగా స్పృశించింది. కిలకిలలు కోకిలరావాలై చెవిని ముద్దాడాయి.

ముత్యాలు జలపాతంలా రాలి వెన్నెల పరిచినట్లుగా కంపార్ట్‌మెంట్ అంతా ఏదో కొత్త వెలుగు నిండిన ఫీలింగ్. ఆనంద్ 26 ఏళ్ల జీవితంలో ఎందరో అమ్మాయిలను చూసే వున్నాడు కానీ తనవెవరూ ఇంప్రెస్ చేయలేదు. మనసులో ఇంప్రెషన్ పడలేదు. తన అందం, తన నవ్వు, చివరకు ఆమె తిట్టినా కూడా తనకు బావుంది. ఇలా ఆలోచిస్తున్న ఆనంద్ మైమరపులో వుండగానే బాత్రూం కెళ్లి ఫ్రెష్ అయ్యి చీరలో మెరుపులా వచ్చింది రతి. ఆనంద్ రెప్పవేయటం మర్చిపోయాడు. మిలమిలా మెరుస్తున్న మొహంలో మేకప్ ఇంతకూడా లేదు. అయినా చందమామకు ఏ మేకప్ అందం తెస్తుంది. తడిసిన ముంగురులు బుగ్గలకు అంటుకుని కొత్త అందాన్నిస్తున్నాయి. ఏ ఆడిషన్లు, డిలిషన్లు అవసరం లేని ఆ యవ్వనాంగికి చీర కట్టినట్లు లేదు. జామెట్రీ చుట్టుకొలతలు వేసి కుట్టినట్లు వుంది. పడతి అందాన్ని దాచినట్లే దాచి అంతా చూపించే ఆ పలుచని బ్లూకలర్ ప్లెయిన్ చీరలో రతి ఆనంద్‌కు అపర రతీదేవిలా తోచింది. తనను దాటుకుని బెర్తుల మధ్యనున్న అద్దం ముందుకెళ్లి ఓసారి చూస్కుని చిన్న టిక్లీ పెట్టుకుంది. జుట్టుముడేసి పైకి చుట్టబెట్టింది కదా... నిగనిగలాడే వీపు నడుం వరకు దాదాపు నగ్నంగా కనిపిస్తోంది. మధ్యలో వంపు నయగారాలు పోతుంది. ఒక్కసారి పైటను కాస్త సర్ది రివ్వున వెనక్కు తిరిగేసరికి ఆనంద్ చూపులు బలవంతాన తిప్పుకున్నాడు.

" ఊс తిందామిక .. " అంటూ పాకెట్ అందుకుంది. "నాకు కడుపు నిండిపోయింది. ఆకలి లేదు" నిద్దురలో ఉన్నవాడిలా చెప్పాడు. తన అందం ఆనంద్‌ను పిచ్చివాణ్ని చేస్తోందన్న గర్వం రతిని ఉక్కిరిబిక్కిరి చేసింది. అయినా అర్థం కానట్లుగా "మళ్లీ మధ్యరాత్రి ఆకలేస్తే నీకే ఇబ్బందిగానీ తినుబాబూ"

"నాకేం ఇబ్బంది లేదు. ఆ ఆకలేస్తే నువ్వున్నావుగా" కాస్త దీర్ఘం తీశాడు. ఉరిమి చూసింది. ప్యాకెట్ చేతిలో పెట్టి తినమని సీరియస్‌గా సైగ చేసింది. తరువాత వాష్‌బేసిన్‌లో చేతులు కడుక్కుని డోర్‌లో నుంచున్నాడు. రతి కూడా వచ్చి పక్కనే నిలబడింది.

"ఏయ్ ఆనంద్... ఈ డోర్‌లో కాసేపు కూచుందామా... అలా కూచోవాలని నాకెప్పటినుండో ఆశ"

ఇంత రాత్రివేళ చలిలో ఎందుకు అని అందామను

కున్నా, ఆమె కోరిక తీర్చటం కోసం "సరే" అని తన దగ్గర నాప్‌కిన్ కింద పరిచి కూచోమన్నాడు. పక్కనే తనూ కూచున్నాడు. ఏమిటీ అందమైన అనుభవాలు అడక్కుండానే తనను వెదుక్కుంటూ వస్తున్నాయని ఆనందపడిపోతూ ....

"ఏమైనా కబుర్లు చెప్పు ఆనంద్.... " ఇలా కావాలని చెప్పమంటే కష్టంగానీ ఓపని చేద్దాం... మన పరిచయం అయ్యి చాలా టైమయింది కదా.. ఒకరి గురించి ఒకరం చెప్పుకుందాం... అయితే ఒక కండిషన్"

"ఏంటది?" నేనే విషయం చెబితే నువ్వదే విషయం గురించి అదే స్టైయిల్‌లో మాట్లాడాలి ... సరేనా...?" " ఓకే"

"నా పేరు ఆనంద్..బి. టెక్ చేసి ముంబైలో టిసిఎస్ లో ఇంజనీర్‌గా పనిచేస్తున్నా" మొదలు పెట్టాడు ఆనంద్.

"నా పేరు రతి. ఎం.సి. ఎ ఫైనలియర్ చదువుతున్నాను... ముంబైలోనే"

"పుట్టింది పెరిగింది వరంగల్‌లో. నాన్న 2000 సంవత్సరంలో పోయారు. అమ్మ సెంటిమెంట్ల వల్ల వరంగల్‌లోనే వుంటారు"

"పుట్టింది హైదరాబాద్‌లోనే. కానీ నాన్న ఉద్యోగరీత్యా 10 సంవత్సరాలుగా ముంబైలోనే వుంటున్నాము"

"నాకొక అక్కయ్య. పెళ్లయి పోయింది. నా పెళ్లి ప్రయత్నాల్లో వున్నాము"

"నా కొక తమ్ముడు. బి.టెక్ చేస్తున్నాడు. పెళ్లి కాలేదు. అని ఒక సెకన్ ఆగి నాకు కూడా" అని చిన్నగా అంది.

పెళ్లంటేనే అసహ్యించుకునే రతిలో మొదటిసారిగా ఇంట్రస్ట్ క్రియేట్ చేయగలిగాడు ఆనంద్.

"మా తాతయ్య ఆనందరావు పేరు మీదుగా నాకు ఈ పేరు పెట్టారు"

"మా నాన్న రతి అగ్నిహోత్రికి వీరాభిమాని. అందుకు నాకీ పేరు"

"నా పేరుకు తగ్గట్లే ఎదుటివాళ్లల్లో ఆనందం కోసం పరితపిస్తుంటాను"

"నేను కూడా" .... అని ఏదో చెప్పబోయి అంతలో మధ్యలోనే ఆపేసి, "యూ స్టుపిడ్... నీకసలు సిగ్గులేదు. సర్లేగానీ నీ హాబీస్ గురించి చెప్పు" బుంగమూతి పెట్టింది.

"ఊc మ్యూజిక్ ఇష్టం. పాటలు వినడం, పాడటం చేస్తుంటా. బాలుకి ఏకలవ్య శిష్యుణ్ణి"

"గుడ్. ఇంకా .."

"అప్పుడప్పుడు మనసు స్పందిస్తే కవితలు కూడా రాస్తుంటాను"

"అచ్చా. ఏదీ నా మీద ఓ కవిత రాయి చూద్దాం"

"అయితే అటు తిరుగు. మిసమిసలాడే కాన్వాస్ లాంటి నీ వీపుపై నా విల్లు రాసేయనా?"

"అబ్బ.. నీతో ఏం మాట్లాడాలన్నా బాగా ఆలోచించి మాట్లాడాలిగానీ మహానుభావా నా మీద కాదు. నా గురించి రెండు ముక్కలు రాయి. నీకు ప్రకృతిని ఎంజాయ్ చెయ్యడం ఇష్టమేనా?" వెన్నెల హాయిని వేడుకగా చూస్తూ అడిగింది.

"ఆఫ్‌కోర్స్... ఎస్. ఇప్పుడు చేస్తున్నదదేగా" ప్రకృతికంటే అందంగా వున్న రతిని చూస్తూ అన్నాడు.

"ఆc చెట్ల మీద.. కొండల మీద ... వెన్నెల ఎంత బాగుందో కదా... మరి చందమామ కనిపించదేంటి ఆనంద్"

"లేచి నిలబడితే కనిపిస్తుంది. రా ఇలా చూపిస్తానంటూ లేచి నుంచుని చేయందించాడు. తను కూడా లేచి నిలబడి అడిగింది ఎక్కడని. "నాక్కనిపిస్తోంది... నీకు కనిపించట్లేదా... చూడు ఇదిగో.. ఇక్కడ" అంటూ రతిని అద్దం ముందు నిలబెట్టాడు. "అదిగో చందమామ. రోజూ కనిపించే చందమామ" అంటూ చేతులు కట్టుకు నిలుచున్నాడు. విషయం అర్థమయిన రతి "ఆనంద్ నువ్వు నన్ను మోసేస్తున్నావ్" అంటూ ఆనంద్‌ని పక్కకు నెట్టబోయి తనే డోర్ వైపు తుళ్లి బైటపడబోయి "ఆనంద్" అని గట్టిగా అరిచింది. రెప్పపాటులో అలర్ట్ అయిన ఆనంద్ ఒక చేత్తో డోర్ రాడ్ పట్టుకుని మరో చేత్తో రతి నడుముని అమాంతం చుట్టేసి గట్టిగా లోపలికి లాగాడు. రతి ఆనంద్‌ను అల్లుకుపోయింది భయంతో. మెల్లగా ఆమెనలాగే నడిపించుకుంటూ వెళ్లి సీట్లో కూర్చోబెట్టి ఎదురుగా కూచున్నాడు. "రిలాక్స్... రిలాక్స్ ... కూల్" అంటూ నీళ్లందించి ధైర్యం చెప్పాడు. "కాసేపయితే ఏం జరిగి వుండేదో.. తనని కాపాడబోయి ఆనంద్ కూడా ... అమ్మో... ఒళ్లు ఝల్లుమంది రతికి. "ఆనంద్... థాంక్యూ వెరీ మచ్.. నాకు మరో జన్మనిచ్చావు" అంటూ చేయి చాపింది. ఆ చేతినలాగే పట్టుకుని బుగ్గకు ఆన్చుకుని "నిజానికి నేనే థాంక్స్ చెప్పాలి" అన్నాడు.

"నాకా? నాకెందుకు?"

"నెలవంకలాంటి నీ నడుముని పట్టుకుని కౌగిలించుకునే అదృష్టాన్నిచ్చినందుకు".

"అంత టెన్షన్‌లోనూ అలా ఆలోచించావా ఆనంద్?" అంటూ అతని బుగ్గను గిల్లింది. గిల్లిన చేతినలాగే పట్టుకుని రతి అరచేతిని గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు. రతి ఒంటినిండా ఒక యవ్వన తరంగం అలలా సాగి ఆమె కళ్లను అరమోడ్పులను చేసింది. వద్దని వారించే అవకాశమే లేదక్కడ. ఈ కొత్త అనుభూతి రతిని నిలువనీయటం లేదు. మొదటిసారి ఆమె శరీరం ఒంటరితనం వదిలి మరో తోడు కోరుకుంటోంది. ఒక్కసారిగా లేచి కిటికీ దగ్గర రెండు బెర్తు మధ్య నిలబడింది. ఆనంద్‌కు దూరంగా వెళ్లాలని కాదు. తను మరింత దగ్గరగా రావాలనే. ఆనంద్ ఇక ఆలస్యం చేయలేదు. అందరూ మంచి నిద్రలో వున్నారు. బ్లూ కలర్ బెడ్‌లాంప్ వెలుతురు ఆమె ఒంటిపై పడి నీలిచిత్రాన్ని ఆవిష్కరిస్తోంది. వణికే చేతిని ఆమె నడుము వంపులో వేసి చిన్నగా నొక్కి గట్టిగా పిండాడు. తుమ్మెద గాటుకు విరబూసిన పుష్పమే అయింది. నడుమునలా నలిపేస్తూనే మరో చేతిని చూపుడు వేలితో ముంగురులను సవరిస్తూ ... బుగ్గల నునుపుదనాన్ని స్పృశిస్తూ పెదవుల అంచుల వెంబడి షికారు చేయిస్తుంటే... రతి ఆ వేలిని టక్కున కొరికింది. ఏయ్ .... నిన్ను ... అంటూ ఆమెను కౌగలించుకుని మెడవంపులో ముద్దు పెట్టాడు. ఆమె భరించలేక అతను పెట్టిన ఆంక్షలను తెంపుకుని రెండు చేతులనూ అతని వీపుపై వేసిబలంగా అదుముకుంది. ఆనంద్ కూడా మరింత గట్టిగా పట్టు బిగించాడు. తను మరింత ముందుకొస్తున్నాడు ఇంకా ఏదో వెతుక్కుంటూ. అపుడు ఈ లోకంలోకి వచ్చిపడిన రతి ఆనంద్‌ను వెనక్కి నెట్టేసి అలాగే కూలబడిపోయింది. సిగ్గుతో ముసిముసిగా నవ్వుతూ ఇంకేం మాట్లాడలేక గుడ్‌నైట్ చెప్పి పడుకుని అలాగే కళ్లు మూసుకుంది రతి. ఆనంద్ డైరీ తీశాడు. 23.2.2003 ... అనుభవించిన ఆనందమంతా అక్షరాలలో రాసుకున్నాడు. ఉదయం, చెడు రోజనుకున్నది ... సాయంత్రానికి ఎంత మంచిరోజుగా మారిపోయింది. థాంక్ గాడ్ అనుకుంటూ ఆనందంగా నిద్రలోకి జారుకున్నాడు.

రతి ఒంటినిండా ఒక యవ్వన తరంగం అలలా సాగి ఆమె కళ్లను అరమోడ్పులను చేసింది. వద్దని వారించే అవకాశమే లేదక్కడ. ఈ కొత్త అనుభూతి రతిని నిలువనీయటం లేదు. మొదటిసారి ఆమె శరీరం ఒంటరితనం వదిలి మరో తోడు కోరుకుంటోంది. ఒక్కసారిగా లేచి కిటికీ దగ్గర రెండు బెర్తు మధ్య నిలబడింది. ఆనంద్‌కు దూరంగా వెళ్లాలని కాదు. తను మరింత దగ్గరగా రావాలనే.

***

23. 2. 2005. .. ముంబైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్ ముందు ఆనంద్ పచార్లు చేస్తున్నాడు. పది నిమిషాల తర్వాత నర్సు వచ్చి "కంగ్రాట్స్ ఆప్‌కో బేటా హువాహై" అంది. దాంతో యాహూ.. అంటూ వార్డులో అందరికీ స్వీట్లు పంచాడు. స్పెషల్ రూమ్‌లోకి మార్చాక వెళ్లి బాబును చూస్కుని ముద్దాడి రతి పక్కనే కూచుని దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టాడు. "ఆనంద్ నీకు సంతోషంగా వుందా?" అడిగింది రతి.

"ఎస్. మనవాడు ఈ డేట్‌లో పుట్టడం ఇంకా ఇంకా హాపీగా వుంది.

"ఏమిటో ఈ రోజు ప్రత్యేకత?"

"రెండేళ్లక్రితం ఇదేరోజు అమ్మాయిగారు హైదరాబాద్‌లో ఓగొట్టంగాడిని చూడడం ఇష్టం లేక పారిపోయిన రోజండీ అది. "

"అబ్బబ్బ... ఇంకా ఆ గొట్టంగాడి గురించి మీరు మర్చిపోరా?"

"ఎలా... వాడికి మరో చిన్నగొట్టం పుట్టింది కూడా ఈ రోజే తెలుసా?"

"అబ్బ... ఏంటండీ మీరనేది?"

"ఒక చిన్నరహస్యం... రెండేళ్లక్రితం నువ్ ఛీ కొట్టిన గొట్టం నేనేనోయ్.. ఆరోజు మనం ముంబైలో దిగగానే మీ నాన్నగారు నన్ను గుర్తుపట్టారు. అప్పుడు నీ దృష్టిలో పడిన ఇమేజ్ దృష్ట్యా నేనే నీతో ఏమీ చెప్పవద్దని రిక్వెస్ట్ చేశాను. "

"నిజమా... నిజంగానా? మరి ఇన్నాళ్లూ చెప్పలేదేం?"

"ఎక్కడ కోపమొస్తే వదిలేస్తావో ఒకరు పుట్టింత ర్వాత చెబుదామని ఆగాను. ఇప్పుడు చెప్పు నేను గొట్టంగాడినేనా?"

"నిజంగా గొట్టంగాడివే, కాకపోతే బంగారు గొట్టానివి. ఐ లవ్యూ మై గోల్డెన్ గొట్టం" రతి ఆనంద్‌ను కౌగలించుకుంది ఆనందంగా.

★